ప్రమాదకరంగా మారిన రోడ్డు

దోమకొండ నుంచి వేల్పుగొండకు వెళ్లే మార్గంలో గుంతలు పడి, తారు లేచిపోయి కంకర తేలిన రోడ్డు

దోమకొండలో భారత్ గ్యాస్ గోదాం సమీపంలో ప్రమాదకరంగా ఉన్న గుంతలు

- ప్రమాదాలబారిన పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

బీబీపేట్(దోమకొండ), ఫిబ్రవరి 28 : దోమకొండ నుంచి వేల్పుగొండకు వెళ్లే రోడ్డు గుంతలు పడి, తారు ఊడిపోయి ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడినా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ దారి గుండా వేల్పుగొండ, పాల్వచమర్రి, కామారెడ్డికి నిత్యం వాహనదారులు రాకపోకలు సాగిస్తారు. తారు పూర్తిగా లేచిపోయి ద్విచక్రవాహనాలు రోడ్డుపై వెళ్లకుండా పక్కకు వెళ్తున్నాయి. దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయా గ్రామాల ప్రజలు, వాహనాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమకొండ మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ గోదాం సమీపంలో గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా ఉంది. పెద్ద ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, ఫిబ్రవరి 28 : పదోతరగతి వార్షిక పరీక్షలు మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 54 కేంద్రాల్లో 12,579 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని పేర్కొన్నారు. పరీక్ష హాలులోకి విద్యార్థులను నిశితంగా పరిశీలన చేసి పంపించాలని చెప్పారు. ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించొద్దని తెలిపారు. అనంతరం ఈజీఎస్ అధికారులతో మాట్లాడారు. ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. పనులు మంజూరై ప్రారంభించని వాటిని కన్వర్ట్ చేస్తూ రోడ్లు నిర్మించాలని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించారు. కనీసం రోజుకు ప్రతి గ్రామ పంచాయతీల్లో 50 మంది కూలీలు పనిచేసేలా ప్రోత్సహించాలని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31లోగా పనులు పూర్తి చేయని వాటిని కూడా కన్వర్ట్ చేసి సీసీ రోడ్లు నిర్మించాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్లు విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో ప్రభాకర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జడ్పీ సీఈవో చందర్, సీపీవో రాజారాం, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీవోలు, డీఈవో రాజు, పరీక్షల విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కుస్తీ పోటీలు

కుస్తీ పోటీలో తలపడుతున్న మల్లయోధులు

నస్రుల్లాబాద్ ఫిబ్రవరి 28 : నస్రుల్లాబాద్ మండలంలోని సంగెం సంగమేశ్వర ఆలయంలో శుక్రవారం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని కుస్తీ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నుంచి వచ్చిన మల్లయోధులు పోటీల్లో పాల్గొన్నారు. కొబ్బరి కాయ కుస్తీ మొదలుకొని రూ. రెండు వేల వరకు కుస్తీ పోటీలు జరిగాయి. ఆలయ పరిసరాల్లో జాతర సాగింది.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

భిక్కనూరు పోలీస్ స్టేషన్‌లో గౌడ సంఘం సభ్యులతో మాట్లాడుతున్న ఎస్సై ఆంజనేయులు

భిక్కనూరు, ఫిబ్రవరి 28 : కల్లు దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని భిక్కనూరు ఎస్సై ఆంజనేయులు అన్నారు. కామారెడ్డి ఏఎస్పీ చైతన్యా రెడ్డి సూచనల మేరకు మండల పరిధిలోని 18 గ్రామాల నుంచి కల్లు డిపో ముస్తేదార్లు, కల్లు విక్రయించే వారితో శుక్రవారం భిక్కనూరు పోలీస్ స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. కల్లు డిపోతో పాటు దుకాణాల బయట రోడ్డు వైపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలు నియంత్రించవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ సహరించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యానికి అనుగుణంగా విద్యాబోధన చేయాలి

మాట్లాడుతున్న డీఈవో రాజు

కామారెడ్డి, ఫిబ్రవరి 28 : విద్యార్థుల సామర్థ్యానికి అనుగుణంగా విద్యాబోధన చేయాలని డీఈవో రాజు అన్నారు. జిల్లా కేంద్రంలో ఇటీవల డీఎస్సీ 2024లో నియామకమైన నూతన ఉపాధ్యాయుల మూడు రోజుల శిక్షణ తరగతులను ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా విద్యాబోధన చేయాల్సి ఉంటుందని చెప్పారు. పాఠ్యాంశాలకు అనుగుణంగా విద్యార్థులకు బోధన చేయడం విధిగా బోధన అభ్యసన సామగ్రిని ఉపయోగిస్తే తరగతి గదిలో కృత్యాలు నిర్వహించాలని అన్నారు. నూతన ఉపాధ్యాయులు కొత్త ఉత్తేజంతో పాఠశాలలో పని చేసి జిల్లా విద్యాశాఖ కీర్తిని ఇనుమడింపజేయాలని చెప్పారు. కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గంగకిషన్, రిసోర్స్ పర్సన్లు హరిప్రసాద్, సురేందర్ నాయుడు, లింబాద్రి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు వరకు సాగునీరు అందేలా చూడాలి

నస్రుల్లాబాద్, ఫిబ్రవరి 28 : చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి సూచించారు. గురువారం రాత్రి నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లోని నిజాంసాగర్ ఉప కాలువల నీటి సామర్థ్యాన్ని ఆయన పరిశీలించారు. నిజాంసాగర్‌లో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ వరి పంటకు సాగునీరు అందక ఎండుతున్న ఘటనలు తన దృష్టికి వచ్చాయని అన్నారు. రైతులు, అధికారులతో చర్చించారు. ఆయన వెంట ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్ రాజ్ ఉన్నారు.

ఘనంగా ప్రపంచ టైలరింగ్ డే

టైలరింగ్ డే నిర్వహిస్తున్న మేర సంఘం సభ్యులు

కామారెడ్డి, ఫిబ్రవరి 28 : పట్టణంలోని మేర సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ టైలరింగ్ డేను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేర సంఘం నాయకులు జ్యోతి ప్రజ్వళన చేసి టైలర్స్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేరు సంఘం అధ్యక్షుడు సరికొండ నారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షుడు రాచర్ల రమేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రఘునాథ్, కోశాధికారి రాచర్ల సంతోష్, పట్టణ అధ్యక్షుడు గట్ల భాను, ప్రధాన కార్యదర్శి దేవేందర్, కోశాధికారి గట్ల బాలు తదితరులు పాల్గొన్నారు.

మేరవృత్తి వారికి పింఛన్ అందించాలని వినతి

బాన్సువాడలో డీఏవోకు వినతి పత్రం అందజేస్తున్న మేర సంఘం సభ్యులు

బాన్సువాడ, ఫిబ్రవరి 28 : మేర వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న 50 ఏండ్లు నిండిన వారికి నెలకు రూ. మూడు వేలు పింఛన్ ఇవ్వాలని కోరుతూ మేర సంఘం నాయకులు శుక్రవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. టైలర్స్ డేను పురస్కరించుకొని బాన్సువాడ మేర సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ.. ధర్జి కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు. అధునాతనమైన యంత్రాలను అందజేయాలని కోరారు. ఉచిత శిక్షణ ఇప్పించి గుర్తింపు కార్డు, సర్టిఫికెట్లను ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పెండ్యాల భాస్కర్, కొట్టూరి మహేశ్, అంబిక సురేశ్, మహేశ్, మాజీ అధ్యక్షుడు కొత్త కొండ దేవదాస్, మండల కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం కొట్టి మహేశ్, కార్యవర్గ సభ్యులు నందుకుమార్, సంతోష్, కోనాపూర్ వెంకటి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

లింగంపేట, ఫిబ్రవరి 28: లింగంపేటలోని జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థులకు శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించినట్లు మండల వైద్యాధికారి హిమబిందు తెలిపారు. వాతావరణంలో వస్తున్న మార్పులతో వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది చంద్రకళ, రాజమణి, వెంకట్, లక్ష్మణ్, అంజలి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NIZAMABAD
ABR NO.314 OF 2024

Between:
Jashu Chit Fund Pvt Ltd. Kamareddy represented by its Branch Manager Mr.D.Krishna Hari
...Disputant
And
M.Bhaskar and others
...Opponents

To
Opp.No.2 R.Swamy S/o. Limba Goud, aged about 37 Years, Occ: Police Constable-262, R/o.H.No. 5-89, Vill. & Mdl: Rajampet, Dist. Kamareddy.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 05.03.2025 at 11.00 A.M. You are called upon here by to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/Arbitrator, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.

// By Order of the Deputy Registrar of Chits/Arbitrator//
Sd/- Deputy Registrar of Chits/ Arbitrator. Kavitha Complex, Nizamabad.

శంకర దాసమయ్య జయంతి

వినతిపత్రం అందజేస్తున్న మేరు కులస్తులు

గాంధారి, ఫిబ్రవరి 28: కట్టు పని పితామహుడు జకగిరి శంకర దాసమయ్య జయంతిని గాంధారిలో మేరు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుట్టు పని చేసే వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ సతీశ్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. మేరు సంఘం సభ్యులు దరాబస్తు రవీందర్, యెన్నేవార్ రాజు, సాయిబాబా, రామ్మోహన్, స్వామి, నర్సింహులు, రాము లు, నాగయ్య, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

స్పందించారు.. విచారణ చేపట్టారు..

- హరితహారం చెట్లను పరిశీలించిన డీఎల్పీవో నాగరాజు
- కలెక్టర్ ఆదేశాలతో బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరిక

నరికివేసిన చెట్లను పరిశీలిస్తున్న అధికారులు

పెద్దకొడప్‌గల్, ఫిబ్రవరి 28: గ్రామాలకు పచ్చని తోరణాలు వేసేలా గత బీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించింది. గ్రామాలకు వెళ్లే దారులకు ఇరువైపులా మొక్కలను నాటించింది. ఆ మొక్కలే ఇప్పుడు చెట్లుగా పెరిగి దారికి అందాన్ని ఇస్తున్నాయి. పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న హరితహారం చెట్లు దారి వెంట వెళ్లే వారికి ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. అయితే ఆ చెట్లను కొందరు మొదళ్ల వరకు నరికివేశారు. ఈ విషయాన్ని నమస్తే తెలంగాణ దిన పత్రికలో 'హరితహారం చెట్ల నరికివేత' శీర్షికన శుక్రవారం కథనం ప్రచురించింది. దీనికి అధికారులు స్పందించారు. డీఎల్పీవో నాగరాజు అధికారులతో కలిసి చెట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అనుమతి లేకుండా చెట్లను నరికివేసిన వ్యక్తితో పాటు జేసీబీ యజమాని, విద్యుత్, పంచాయతీ అధికారులతోపాటు బాధ్యులందరిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఘటనపై పూర్తి నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని చెప్పారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తగిన చర్యలు తప్పవని తెలిపారు. ఆయనవెంట ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రెడ్డి, ఏపీవో సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, శివాజీ తదితరులు ఉన్నారు.

భవన నిర్మాణరంగ కార్మికుల సభ్యత్వ నమోదు

సభ్యత్వ నమోదు అందజేస్తున్న సంఘ బాధ్యులు

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 28: పనిచేసే వారికే సభ్యత్వం ఉంటుందని, వారినే పదవి వరిస్తుందని భవన నిర్మాణ రంగ సంఘం నాయకులు అన్నారు. మండలంలోని అడ్డి లింగాల్ గ్రామంలో శుక్రవారం సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడు సాయిబాబా మాట్లాడుతూ.. అర్హులైన భవన నిర్మాణ కార్మికులందరూ సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. లేబర్ కార్డులు ఉన్నవారే నిజమైన కార్మికులు అని తెలిపారు. బోగస్ కార్డులు ఇస్తున్న వారిని చట్టపరంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు రాజేందర్, సాయిలు, రవీందర్, సంగమేశ్వర్, పోచయ్య, ప్రకాశ్, రమేశ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమికోన్నత పాఠశాలలో 'స్వయం పాలన'

స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

లింగంపేట, ఫిబ్రవరి28: మండలంలోని సజ్జన్‌పల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులకు కాంప్లెక్స్ హెచ్ఎం వసుధ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సాయన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి ఐకేపీలో ఆడిట్

ఆడిట్ నిర్వహిస్తున్న అధికారులు

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 28: ఎల్లారెడ్డిలోని మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం సెర్ప్ ఇంటర్నల్ ఆడిట్ నిర్వహించారు. సమాఖ్య పరిధిలోని 20 గ్రామ సంఘాల ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆడిట్‌ను చేపట్టారు. 2024లో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ నెల వరకు సీబీవో ఆడిటర్లు కుమార్, సంగమేశ్వర్ ఆధ్వర్యంలో ఆడిట్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో ప్రసన్నాచారి, మండల సమాఖ్య అధ్యక్షులు, వీవోఏలు, అకౌంటెంట్ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల కట్టడి

పెద్దకొడప్‌గల్ (పిట్లం), ఫిబ్రవరి 28: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని పిట్లం ఎస్సై రాజు అన్నారు. పిట్లం మండలంలోని మద్దెల చెరువు గ్రామంలో ప్రధాన వీధులు, చౌరస్తాల్లో పోలీసులు శుక్రవారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ.. గ్రామస్తుల సహకారంతో గ్రామంలో ఎనిమిది సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామస్తులను అభినందించారు.

కృత్రిమ గర్భ ధారణతో మేలు జాతి పశువులు

గేదెకు చికిత్స నిర్వహిస్తున్న పశువైద్యుడు

పెద్దకొడప్‌గల్ (పిట్లం), ఫిబ్రవరి 28: కృత్రిమ గర్భధారణతో మేలు జాతి పశువులు జన్మిస్తాయని పశువైద్యాధికారి మాజీద్ అన్నారు. పిట్లం మండలంలోని గౌరారం తండాలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 22గేదెలకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు, నాలుగు గేదెలకు కృత్రిమ గర్భధారణ, 20 దూడలకు నట్టల నివారణ మందు వేశారు. చలికాలంలో పశువులు ఎదకు వస్తాయని, రైతులు గుర్తించి కృత్రిమ గర్భధారణ చేయించాలని సూచించారు. పశు గణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి హైమద్, వైద్యులు సంతోష్ కుమార్, సూపర్ వైజర్ తిరుపతి, గోపాల మిత్రలు శ్రావణ్, రాజులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

LOST PASSPORT

★I, BEJUGAM RAJU S/o. BEJUGAM NARASAIAH R/o. H.No:1-100/28/1, Chinnapur, Makloor, Nizamabad - 503003, TS., That on 17-02-2025, while travelling from Makloor MRO Office to Chinnapur, I lost my Original EMERGENCY CERTIFICATE passport bearing no. 826108 dated 05/09/2008, issued at KUWAIT, if anybody Found pls Contact - 9704337065
NTZ-338523

DOCUMENTS LOST

★I, SHAHEDA BEGUM W/o. LATE MOHAMMED MOIZUDDIN R/o. H.No: 12-4-308, Naseer Nagar, Siddipet Town and Dist. TS., I have lost my original Sale Deed Doct No.8578/2018 Open Plot No.1, Lies in Sy No. 188/A, B, C, 189/A, B,C & 191/A,B,C, Vide G.P.L.P. No. 2A/2002 if anyone found please Contact. 9346410689
NTZ-338409

DOCUMENTS LOST

★I, MOHAMMED YASEEN S/o. MOHAMMED IBRAHIM R/o. H.No:5-2-189/a, R.B. Nagar Colony, Kamareddy Town and Dist. TS., I have lost my original Sale Deed Doct No.2485/2018 Open Plot No. 1 Lies in Sy.No.188/A, 189/A, 191/A, 188/B, 189/B, 191/B, 188/C, 189/C, 191/C, Vide G.P.L.P.No.2A/2002, if anyone found please Contact 9346410689
NTZ-338408

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

అనాథ యువతి పెండ్లికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న 'లయన్స్' బాధ్యులు

పెద్దకొడప్‌గల్(పిట్లం), ఫిబ్రవరి 28: పిట్లం మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన ఓ అనాథ యువతి పెండ్లికి పిట్లం లయన్స్ క్లబ్ సభ్యులు ఆర్థిక చేయూత అందించారు. గౌరారం గ్రామానికి చెందిన రాజేశ్వరి తల్లిదండ్రులు మరణించారు. ఆమె పెండ్లి ఈనెల 6వ తేదీన జరుగనున్నది. దీంతో పెండ్లి ఖర్చుల కోసం లయన్స్ క్లబ్ సభ్యులు రూ.20వేల నగదును ఆమెకు శుక్రవారం అందజేశారు. లయన్స్ క్లబ్ బాధ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సంజీవ్‌రెడ్డి, రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొలతల ప్రకారం పనులు చేపట్టాలి

లింగంపేట, ఫిబ్రవరి 28: ఉపాధి హామీ పథకం పనులు కొలతల ప్రకారం చేపట్టాలని ఎంపీడీవో నరేశ్ కూలీలకు సూచించారు. మండలంలోని మోతె గ్రామంలో ఈజీఎస్‌లో భాగంగా కూలీలు చేపడుతున్న ఫిష్ పాండ్ పనులను శుక్రవారం పరిశీలించారు. ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని, కూలీల హాజరును మస్టర్లలో నమోదు చేయాలని క్షేత్ర సహాయకుడికి సూచించారు. పనులకు హాజరైన కూలీల వివరాలు తెలుసుకున్నారు.

పంటలకు పూర్తిస్థాయిలో నీరందిస్తాం

కాలువలో నీటిని పరిశీలిస్తున్న సీఈ శ్రీనివాస్

నిజాంసాగర్, ఫిబ్రవరి 28: నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు కింద సాగుచేస్తున్న పంటలకు పూర్తిస్థాయిలో నీటిని అందిస్తామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్ అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువలో ప్రవహిస్తున్న నీరు, డిస్ట్రిబ్యూటరీ తూముల ద్వారా పంటలకు వినియోగిస్తున్న నీటిని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి ఆన్, ఆఫ్ పద్ధతిలో నీటి విడుదల కొనసాగుతున్నదని తెలిపారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఆయకట్టు పంటల అవసరాల మేరకు నాలుగైదు రోజుల పాటు నీటి విడుదల పొడిగిస్తామన్నారు. సాగునీటిని వృథా చేయొద్దని రైతులకు సూచించారు. ఆయనవెంట ఇరిగేషన్ ఈఈ సాలోమన్, సిబ్బంది ఉన్నారు.

మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

మొక్కలు పరిశీలిస్తున్న ఎంపీడీవో గోపాలకృష్ణ

బిచ్కుంద, ఫిబ్రవరి 28: నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో గోపాలకృష్ణ అన్నారు. మండలంలోని గోపన్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం, నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఎండాకాలంలో మొక్కలు ఎండిపోకుండా నిత్యం నీళ్లు పట్టాలన్నారు. ఆయనవెంట పంచాయతీ సిబ్బంది ఉన్నారు.